రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు శ్రీ అరుణ్ జైట్లీ గారి వ్యాసం:

పిబ్రవరి 05, 2014

# ప్రధాన మంత్రి కలిసికట్టుగా నిర్ణయించే విధానాన్ని విచ్ఛిన్నంచేసారా?

**-అరుణ్ జైట్లీ**

రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు

ఎన్నో ప్రభుత్వ నియామకాలను పార్తీలకతీతముగా నిర్ణయించాల్సి ఉన్నవి. ప్రభుత్వం ఒక రాజకీయ సంస్థ. రాజకీయ కార్య నిర్వాహకులు తమకు తామే నియామకాలు చేస్తే వాటిపై ప్రజల్లో నమ్మకము ఉండదు. అందువలన కొన్ని నియామకాల విషయములో అందరినీ సంప్రదించి నిర్ణయించే విధానాన్ని పెట్టారు. ఇప్పటివరకు, జాతీయ మానవ హక్కుల కమిషన్ (ఎన్.హెచ్.ఆర్.సి.), చీఫ్ విజిలెన్సు కమిషన్ (సి.వి.సి.) విజిలెన్సు కమిషనర్లు, చీఫ్ ఇన్ఫర్మేషన్ కమిషనర్ (సి.ఐ.సి.), ఇన్ఫర్మేషన్ కమిషనర్లు, ఇప్పుడ లోక్పాల్ అధ్యక్షులు, సభ్యులను కోదా సంప్రదింపుల ద్వారా నియమించాల్సి ఉన్నది. వీరిని ఎంపిక చేసే బృందాల సభ్యత్వాలు విభిన్నంగా ఉంటాయి. ఎన్.హెచ్.ఆర్.సి. విషయములో ఆ బృందములో రాజ్య సభ ప్రతిపక్ష నాయకులు కూడా ఉంటారు.

ప్రధాన మంత్రి డాక్టర్ మన్మోహన్ సింగు గారి పదవీకాలం ముగియనున్న తరుణములో ఆయన 'కలిసికట్టుగా నిర్ణయించే' నియామకాల వ్యవస్థకు ఎంతనష్టం చేసారనేది తాను అంతర్మదనం చేసుకోవాల్సిను సమయం ఆసన్నమైనది. తను చాలా నిజాయితీపరుడు అనే ముఖాన్ని ముందుంచినప్పటికీ ఆయన రాజకీయాలను క్షుణ్ణంగా పాటించే వ్యక్తి. ఎన్.డి.ఎ. పాలనలో శ్రీ అటల్ బిహారీ వజ్పాయి ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు ఇద్దరు సభల ప్రతిపక్ష నాయకులు నియామకాలకు వ్యతిరేకతను తెలపడం జరిగింది. ఎన్.హెచ్.ఆర్.సి. అభ్యర్థి నియామకానికి ఎన్.డి.ఎ. ప్రతిపాదించిన అభ్యర్ధిపై వ్యతిరేకతను శ్రీమతి సోనియా గాంధి, డాక్టర్ మన్మోహన్ సింగు గార్లు వ్యక్త పరిచారు. ఎన్.హెచ్.ఆర్.సి.కి జస్టిస్ జె.ఎస్. వర్మ గారిని అధ్యక్షులుగా నియమించడాన్ని వ్యతిరేకించిన డాక్టర్ సింగు, అయన నాయకురాలు అతరువాత ఇబ్బందుల పాలయ్యారు. ఆ పదవికి జస్టిస్ వర్మ గారికంటే మించిన వారు దొరకరు. వారి వ్యతిరేకత రాజకీయ ప్రాతిపదికన ముందుకొచ్చింది.

ప్రధాన మంత్రిగా ఆయన ఒక మచ్చపదిన వ్యక్తిని సి.వి.సి. గా నియమించాలని చూసారు. నా సహచరులు, లోక్ సభలో ప్రతిపక్ష నాయకులు శ్రీమతి సుష్మా స్వరాజ్ గారు దాన్ని వ్యతిరేకించారు. ఆమె వ్యతిరేకతను సమర్ధిస్తూ కోర్టులు ఆ సి.వి.సి నియామకాన్ని కొట్టేశాయి.

లోక్పాల్ చట్టంలో నలుగురు సభ్యులకు ఐదవ సభ్యుడను నియమించే అధికారాన్ని ఇచ్చినప్పటికీ, వారి అధికారాన్ని ఏడు మంది సభ్యుల నియామకానికి మించి చేయకుండా నిరోధించబడింది. దానిలో చేర్చబడిన ప్రఖ్యాత న్యాయవాది, రాజీ గాంధి సంస్థ లో

పనిచేస్తున్న శ్రీ మోహన్ గోపాల్. అందుబాటులో ఉన్న ప్రఖ్యాత న్యాయవాదుల్లో గొప్ప వారిని ఎవరినైనా దానికి నియమించాలని శ్రీమతి సుష్మా స్వరాజ్ గారు కోరడం జరిగింది. ఆమె సలహామేరకు గత భారత అత్యున్నత న్యాయమూర్తి, శ్రీ ఎఫ్.ఎస్. నారిమాన్, శ్రీ సోలి సోరబ్జి, శ్రీ కె పరాశరన్, శ్రీ హరీష్ సాల్వేల పేర్లు ఉన్నాయి.

శ్రీ పి.పి.రావు గారు ఒక గౌరవనీయులు. ప్రధాన మంత్రి మరెవరినీ పరిగణనలోకి తీసుకోవడానికి నిరాకరించడం, ప్రభుత్వం పి.పి. రావు గారిని మాత్రమే నియమించాలనడం, వారి ఉద్దేశాన్ని శంకింపజేస్తున్నాయి. ఎంపిక బృందములో భారత అత్యున్నత న్యాయమూర్తిని లేక అతను నియమించన న్యాయమూర్తిని చేర్చడములో గల ఉద్దేశం ఏమిటంటే దాని సమతూల్యమును నిలబెట్టడం. సాధారణముగా, బేదాభిప్రాయం ఉన్నప్పుడు, నియమింపబడిన న్యాయమూర్తి అందరికీ ఆమోదయోగ్యమైన అత్యున్నత ప్రసిద్ధిని గాంచిన వారి పేరును ప్రతిపాదించాలి. అది జరగలేదు.

డాక్టర్ సింగుగారి ప్రధాన మంత్రి పదవి ముగింపు దగ్గరపడింది. ఎన్నో సంస్థలను నీరుగార్చిన ఆయన చాలా ప్రభుత్వ నియామకాలను కలసికట్టుగా చేసే బృందాలను కూడా విస్చిన్నం చేసారు. లోక్పాల్ బిల్లును తయారు చేసిన వారిలో ఒకరుగా, లోక్పాల్ ను నియమించే ప్రక్రియను దారిమళ్లించడానికి ఎంపిక బృందంను దారి మళ్ళించడం కూడా ఇంత సులభమా అన్నది నేను అంతర్మదనం చేసుకోవడం మొదలెట్టాను. అలా, మొదటి లోక్పాల్ నియామకానికి ముందే ప్రధాన మంత్రి ఆ సంస్థను విస్చిన్నం చేసారు.

✶✶✶✶✶